విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, ఆగస్టు 2023

ఉప ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ మద్దతుదారులు చెరొక స్థానం కైవసం

విశాలాంధ్ర-యాడికి: మండలంలో శనివారం జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాల్లో వైసిపి, టిడిపి మద్దతుదారులు చెరొక స్థానాన్ని కైవసం చేసుకున్నారు, యాడికి పంచాయతీ 19వ వార్డుకు సంబంధించి వైసీపీ మద్దతు దారుడు శ్రీరాములు టిడిపి మద్దతు దారుడు శివకేశవపై 73 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అలాగే రాయలచెరువు 12వ వార్డు టిడిపి మద్దతుదారుడు 23 ఓట్ల ఆధిక్యంతో వైసిపి మద్దతుదారునిపై గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు, యాడికిలో వైసీపీ మద్దతు దారుడు గెలిచిన అనంతరం వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్లను వైసిపి కార్యకర్తలు ప్రజలు ఊరేగించారు, రాయలచెరువులో టిడిపి మద్దతుదారుడు గెలిచిన అనంతరం మాజీ ఎంపీపీ రంగయ్య మరియు టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ ఉప ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడపత్రి డిఎస్పి గంగయ్య ఆదేశాల మేరకు యాడికి సిఐ శంకర్ రెడ్డి, తాడపత్రి టౌన్ సిఐ హమీద్ ఖాన్ పర్యవేక్షణలో యాడికి ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశాడు.

కలగళ్లలో 9వ వార్డులో టిడిపి మద్దతుదారురాలు గెలుపు

విశాలాంధ్ర-కూడేరు: కలగళ్ల గ్రామపంచాయతీలోని తొమ్మిదవ వార్డ్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో టిడీపీ బలపరచిన అభ్యర్థి పశువుల మల్లేశ్వరి ఎనిమిది ఓట్ల మెజార్టీతో పొందిందని ఎన్నికల అధికారి తెలియజేశారు. మొత్తం ఓట్లు 121. ఉండగా ఇందులో వైసిపి 55, టిడిపి 63, ఎనిమిది ఓట్ల మెజారిటీతో గెలుపొందింది.

జూ.కాలేజీలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఈ.కుల్లాయస్వామి, జి.చిరంజీవి డిమాండ్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఏఐఎస్ఎఫ్ మహా సభల సందర్భంగా శనివారం కళ్యాణదుర్గం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి టీ సర్కిల్ వరకు 2000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయిస్వామి చిరంజీవి, ఉపాధ్యక్షుడు హనుమంతు రాయదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతు గృహాలు నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. పెరిగిన ధర లకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ విద్యా విధానాన్ని నాలుగు సంవత్సరాలు కొనసాగించడానికి రద్దుచేస్తూ పాత విధానం లోనే మూడు సంవత్సరాలుగా డిగ్రీ విద్యా విధానాన్ని కొనసాగించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక.. కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులుగా సాయికుమార్, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, వంశి, ఈశ్వర్, నవీన్, సిద్దు ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్, సహాయ కార్యదర్శులుగా వరుణ్, ప్రకాష్, మని, భాస్కర్ కోశాధికారిగా సావన్ వీరితోపాటు 31 మంది కార్యవర్గం 59 కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

ఇంటింటి సర్వేని తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర అనంతపురం వైద్యం: స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2024లో భాగంగా ఇంటింటి సర్వేని పక్కాగా చేపట్టి గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ యం.గౌతమి ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ లోని ఉన్న పోలింగ్ స్టేషన్ 127, అరవింద నగర్ లోని పిఎస్ నెంబర్ 133, రూరల్ పరిధిలోని పాపంపేట పోలింగ్ స్టేషన్ 77, 78 పరిధిలో స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2024లో భాగంగా ఇంటింటి సర్వేని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బిఎల్వోలు ఇంటింటికి వస్తున్నారా, ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నాయా లేదా, మీ ఓటు ఎక్కడ ఉంది, పోలీస్ స్టేషన్ ఎంత దూరంలో ఉంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, నగరపాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, అదనపు కమీషనర్ రమణారెడ్డి, ఈఆర్ఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ దివాకర్ బాబు, బిఎల్ఓలు, ఎల్‌పిలు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందించాలి.. డిఎంహెచ్ఓ యుగంధర్

విశాలాంధ్ర-రాప్తాడు: వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్ ఆదేశించారు. మండలంలోని బొమ్మేపర్తి హెల్త్ వెల్ నెస్ కేంద్రాన్ని డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ యుగంధర్ సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని మందులను, ల్యాబ్ పరీక్షలు, అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం రోజున బిపి షుగర్ గర్భవతులు బాలింతలు తప్పక హాజరయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. చిన్నారులకు టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ మీనా, ఏఎన్ఎం శ్రీలత, ఆశా కార్యకర్త అరుణ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ సిపిఐ నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అయిన బిఎం చెన్నరాయుడు కూతురు రాజేశ్వరి వివాహం శనివారం ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగింది. సిపిఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, శివన్న శ్రీధర్, సుల్తాన్, తలారి మల్లికార్జున, రమేష్, పోతులయ్య, రమణప్ప ముట్టాల శ్రీరాములు, మల్లేష వధూవరులు రాజేశ్వరి ప్రసాదులను ఆశీర్వదించారు.

వివాహానికి రూ.10 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శింగనమల: తరిమెల గ్రామంలో నివాసి ఎట్టి చితంబరమ్మ, ఎట్టి రోగెన్న కుమార్తె లక్ష్మీ వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వధూవరుల వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు కుమార్, పుల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

భక్త కనకదాసు విగ్రహానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు కు వైస్సార్సీపీ యువజన విభాగం జోనల్ చైర్మన్ వై. ప్రణయ్ రెడ్డి రూ. లక్ష నగదును కురుబ సంఘం నేతలకు శనివారం ఉరవకొండలోని పార్టీ కార్యాలయంలో అందజేశారు.

నిరుపేదలకు నివేశస్థలాలు కేటాయించి పక్కా ఇళ్లు నిర్మించండి

- హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యంతోనే నిరుపేదలు ప్రభుత్వ ఇళ్ళు కోల్పోతున్నారు..
- జిల్లా కలెక్టర్‌ను కలిసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: గత ప్రభుత్వ హయాంలో నివేశ స్థలాలు లేని పేదలను గుర్తించి అర్హుల జాబితాలో చేర్చడమే కాకుండా పక్కా గృహాలు నిర్మించేందుకు జాబితా సిద్ధం చేసిందని అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పట్టాలను రద్దు చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్, చిరంజీవి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి తో కలసి జిల్లా కలెక్టర్ గౌతమికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా జగదీష్ మాట్లాడుతూ గత పాలక ప్రభుత్వాలు గుంతకల్లు పట్టణంలో నిరుపేదలకు నివేశస్థలాలు కేటాయించి వారికి గృహాలను కట్టించి ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు ఒరిజినల్ పట్టాలను పంపడం జరిగిందని వాటికి సంబందించిన జిరాక్స్ కాపీలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వాలు ఇచ్చిన నివేశ స్థలాల్లో ఇల్లు నిర్మించుకోలేదనే నేపంతో సుమారు 56 ఇంటిపట్టాలను రద్దు చేశారని అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపద్యంలో రద్దు చేసిన లబ్ధిదారుల పేర్లను ఆన్లైన్లో తొలగించక పోవడంతో మరోసారి దరఖాస్తు చేసుకునే వీలు లేకుండా పోయిందని విచారం వ్యక్తంచేశారు. ప్రస్తుత ప్రభుత్వం నివేశ స్థలాల కోసం అర్జీ పెట్టిన 90 రోజుల్లోనే పట్టాలు మంజూరు చేస్తోందని, తొలగింపబడిన లబ్ధిదారులు అర్జీలు పెట్టుకున్న పక్షంలో ఆన్లైన్లో నివేశస్థలాలు గతంలోనే ఇచ్చినట్లు నమోదు కావడంతో పేద ప్రజలు ఇళ్ళ స్థలాలకు అర్హత కోల్పోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఇప్పటికే గుంతకల్ పట్టణంలో నివేశ స్థలం లేని పేదలు సుమారు పదివేల పైచిలుకు ఉన్నారన్నారు. గతంలో హౌసింగ్ అధికారులు ఇల్లు నిర్మించడం ఆలస్యం చేయడంతో నిరుపేదలైన లబ్ధిదారులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల పక్షాన సానుకూలంగా స్పందించి గత ప్రభుత్వం రద్దు చేసిన పేర్లను ఆన్లైన్లో తొలగించాలని గుంతకల్ పట్టణంలో రద్దయిన పట్టాలతో సహా ఇళ్ళు లేని నిరుపేదకందరికి నివేశ స్థలాలతో పాటు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ నాయకులు జిల్లా కలెక్టర్ గౌతమిని కోరారు.

ప్రజా వ్యతిరేకులైన మోడీ, జగన్‌ను గద్దె దింపాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్

విశాలాంధ్ర-ఉరవకొండ: కేంద్రంలోని నరేంద్ర మోడీ రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ఇద్దరు కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని వీరిని గద్దె దింపాలని సిపిఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. శనివారం ఉరవకొండ మండలం పెన్నహోబిలంలో సిపిఐ పార్టీ చేపట్టిన బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆ పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. మోడీ కబంధ హస్తాలనుండి దేశాన్ని రక్షించుకుందాం, సీఎం జగన్ నిరంకుశ పాలననుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం అంటూ చేపట్టిన బస్సు యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు తెలియజేసే క్రమంలో వారిని చైతన్య పరిచేదిశగా సీపీఐ రాష్ట్ర నాయకత్వం ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 3,4,5 వ తేదీల్లో గుత్తి నుండి బయలదేరి గుంతకల్లు,ఉరవకొండ, కళ్యాణదుర్గం, ప్రాంతాల్లో రోడ్ షో లు, బహిరంగ సభలు ఉంటాయని 8 న తిరుపతి లో ముగింపు సభ జరుగుతుందన్నారు. గడచిన 9 ఏళ్ళ కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ఆరోపించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేశాడని విపరీతంగా గ్యాస్, పెట్రోల్,డీజిల్ తదితర ధరలు విపరీతంగా పెంచి పేదలపై మోయలేని భారాన్ని వేశారని ఆరోపించారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడంలో మోడీ విఫలమయ్యారన్నారు. దేశంలో కులమతాలను రెచ్చగొట్టి మత విభజనకు ఆజ్యం పోశాడని ఏకరువు పెట్టారు. మణిపూర్ సంఘటనతో ప్రపంచ దేశాల్లో భారతదేశ పరువు ప్రతిష్టలు మంటగలిశాయని బిజేపీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రానికి దాసోహమయ్యాడని వైసీపీ కి 151 మంది ఎమ్మెల్యేలు,31 మంది ఎంపిలు ఉన్నప్పటికీ కేంద్రం నుంచి రావాల్సిన నిధులను, ప్రత్యేక హెూదాను తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. రెండు లక్షల కోట్ల ఆస్తులు కలిగిన విశాఖ స్టీల్ ను కేవలం 20 వేల కోట్ల రూపాయలకు కేంద్రం విక్రయిస్తున్నా సీఎం జగన్ నోరు మెదపడం లేదని ఘాటుగా విమర్శించారు. బస్సు యాత్ర కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు కూడా సంపూర్ణంగా మద్దతు ప్రకటించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవ రెడ్డి, ఉరవకొండ తాలూకా కార్యదర్శి జే మల్లికార్జున సహాయ కార్యదర్శి మనోహర్, సిపిఐ పార్టీ నాయకులు శివన్న, రామాంజనేయులు, చెన్నారాయుడు, సుల్తాన్,తలారి మల్లికార్జున, పోతులయ్య, ముట్టాల శ్రీరాములు, నబి సాహెబ్, రమణప్ప,రమేష్,శ్రీధర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- 22 న సిడిఎంఎ విజయవాడ కార్యాలయం ఎదుట ధర్నా.. జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: మున్సిపల్ శాఖలో 60 ఏళ్ళు పూర్తి చేసుకున్న ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులను తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజయవాడ సిఎండిఏ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని శనివారం కార్పోరేషన్ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని విమర్శించారు. కార్మికుల పక్షాన సమ్మె చేపట్టి ఏడాది దాటినా ఏఒక్క సమస్యపై కూడా సీఎం జగన్ స్పందించలేదని దుయ్యబట్టారు. కార్మికుల సమస్యలపై అర్జీలు తీసుకొని 50 రోజులు దాటినా కార్మికుల పిఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.పర్మినెంట్ కార్మికుల జి పి ఎఫ్ ఖాతాలు తెరవలేదని,కరోనా విపత్తులో ప్రాణాలకు తెగించి పనిచేసి మరణిస్తే ఇంతవరకు వారి కుటుంబా నికి ఎక్స్గ్రేషియ ఇవ్వకపోవడమే కాకుండా సంతాపాన్ని సైతం ప్రకటించక పోవడం అవమానించడమే నన్నారు. క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 ఇవ్వాలన్నా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాంతీయ కార్యాలయాల్లోనే పిఎఫ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించా లని కోరినా వినిపించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు ఆగస్టు 22 న విజయవాడ సిడిఎంఎ కార్యాలయం ఎదుట ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున విజయవాడకు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వేణుగోపాల్,నాయకులు నాగరాజు, శివకృష్ణ, తిరుమలయ్య, మాధవ, ప్రసాద్, శంకర్, నరసింహులు, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక..

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం సమిత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఏఐఎస్ఎఫ్ విస్తృతంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా బాబా, కనేకల్ మండల ప్రధాన కార్యదర్శిగా శశికుమార్‌తో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులు, 22 మంది కౌన్సిల్ సభ్యుతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల కార్యదర్శి ఎం. గౌస్ పీరా హాజరైయారు.

పెన్నహోబిలంలో 40 జంటలకు ఉచిత వివాహాలు

- వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు

విశాలాంధ్ర-ఉరవకొండ: వైఎస్ఆర్సిపి పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య 40 మంది పేద జంటలకు శనివారం పెన్నాహోబిలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఉచిత వివాహాలను చేయించారు. తాళిబొట్టు తో పాటు కుట్టు మిషను పెళ్లికి కావలసిన వస్తువులను ఉచితంగా అందజేసి వివాహాలను జరిపించారు. వధూవరులను ఆశీర్వదించడానికి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, ఇంకా వైయస్సార్సీపి పార్టీ నాయకులు మీసాల రంగన్న, నదీమ్ అహ్మద్, వైఎస్ఆర్సిపి పార్టీ యువజన విభాగం నాయకులు ప్రణయ్ రెడ్డి, వీరాంజనేయులు పెద్ద సంఖ్యలో ఆ పార్టీ జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు. నూతన వధూవరులు మరియు వారి కుటుంబ సభ్యులు పైలా నరసింహయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న పద్మవాణి స్కూల్ లో శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీనివాసులు రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మోటార్ వెహికల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. 4 చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థి విద్యార్థులు మోటార్ సైకిల్ నడపరాదన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జి.నాగావీరయ్య, హెడ్మాస్టర్ మహబూబ్బాషా, సువర్ణ రాజు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయం తనిఖీ

విశాలాంధ్ర-డి. హీరేహాల్: మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంరథాలయాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రామ తనిఖీ చేశారు. పలు రికార్డులు తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రంథాలయ పనితీరును అందుబాటులో ఉన్న పుస్తకాలను చూసి పాఠకులను అడిగి తెలుసుకున్నారు.

ఆంజనేయ స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి శనివారం స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ జలాభిషేకం, లక్ష పత్ర పత్రాలు,. పుష్పాలంకరణ, పంచామృతాభిషేకం, ఆకు పూజ నిర్వహించారు.

స్వాతంత్ర్యోద్యమ వీరులను స్మరించుకుందాం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే తోపుదుర్తి అభివృద్ధి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆజాదీ కా అమృత మహెూత్సవంలో రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో నా మట్టి-నా దేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం నియోజకవర్గ స్థాయి ముగింపు కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీఓ సాల్మన్ అధ్యక్షతన నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. దేశం కోసం బ్రిటీష్ వారి తూటాలకు ఎదురొడ్డి నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించే కార్యక్రమంలో సేకరించిన మట్టి కలశాలతో మనం పాల్గొనాల్సి ఉంటుందన్నారు. జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మనకు స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎంతో మంది త్యాగధనుల పోరాట ఫలితమేనన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు హేమావతి, నాగార్జున, ఎంపీపీలు చిత్రెడ్డి జయలక్ష్మి, కుంపటి భాగ్యమ్మ, అరుణ, గుజ్జల వరలక్ష్మి, ఏపీఓలు సావిత్రి, ఓబన్న, వైస్ ఎంపీపీలు, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిత్రెడ్డి సత్తిరెడ్డి, కన్వీనర్లు రమేష్, రామకృష్ణారెడ్డి, బండి పవన్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులమతి పంచాయతీ 10వ వార్డులో టీడీపీ మద్దతుదారుడు గెలుపు

- 16 ఓట్లు మెజార్టీ

ప్రశాంతంగా వార్డు ఉప ఎన్నిక

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని పులమతి పంచాయతీ లో 10వ వార్డు ఉప ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. 10వ వార్డులో 282 మంది ఓటర్లు వుండగా 206 మంది ఓటర్లు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారని ఈఓఆర్డి శివన్న పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మద్దతుతో పోటీ చేసిన ఆదిలక్ష్మిపై టీడీపి మద్దతుతో పోటీ చేసిన కే.నవీన్ 16 ఓట్లు మెజార్టితో గెలుపొందారు, ఆదిలక్ష్మికి 91 ఓట్లు రాగా నవీన్ కు 107 ఓట్లు వచ్చాయన్నారు. 8 ఓట్లు చెల్లనివిగా ప్రకటించినట్టు అధికారులు పేర్కొన్నారు. గెలుపొందిన నవీన్ కు డిక్లేరేషన్ పత్రాన్ని ప్రొసీడింగ్ అధికారి సాయినాథ్ అందజేసారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ మునీర్అహమ్మద్ గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసారు..

చినగానపల్లిలో టిడిపి, వైసిపి అభ్యర్థులు గెలుపు...

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని చినగానపల్లి పంచాయతీ 3వ వార్డుకు, అమడగూరు పంచాయతీలోని 11వ వార్డులకు శనివారం జరిగిన వార్డు మెంబర్ ఉప ఎన్నికలలో మూడవ వార్డులోని వైసిపి అభ్యర్థి పై తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడు దేవరాజు 24 ఓట్ల మెజారిటీతో విజయం సాధించగా, 11వ వార్డులో వైసిపి అభ్యర్థికి, టిడిపి అభ్యర్థికి సమాన ఓట్లు రాగా ఎన్నికల అధికారులు తిరిగి ఓట్లను వెరిఫికేషన్ నిర్వహించగా టిడిపి అభ్యర్థికి వచ్చిన ఓట్లలో ఒక్క ఓటు ఇన్ వ్యాలీడ్ ఓటుగా గుర్తించి వైసిపి మద్దతుదారుడైన నారాయణస్వామి ఒక్క ఓటు మెజారిటీతో గెలుపొందాడని ఎన్నికల అధికారులు తెలిపారు. నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

గోరంట్ల 18వ వార్డులో వైకాపా మద్దతుదారుడు విజయభేరి

- 160 ఓట్ల మెజారిటీతో గెలుపు

76.3 శాతం పోలింగ్

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని 18వ వార్డు (సింగిరెడ్డిపల్లి) ఉప ఎన్నికలో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్ల నరసింహప్ప (స్టూల్) గుర్తు 160 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్థానిక గోరంట్ల పట్టణంలోని ఆవరణంలో పోలీసు బందోబస్తు నడుమ 18వ వార్డుకు శనివారం పోలింగ్ నిర్వహించారు, ఉదయం 7 గంటల నుండి ఒక గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది, రెండు గంటల నుండి 4 గంటల వరకు కౌంటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టూలుకు వైఎస్ఆర్సిపి మద్దతుదారుడు గొల్ల నరసింహప్పకు 381 ఓట్లు, తెలుగుదేశం పార్టీ కుక్కర్ గుర్తుకు గొల్ల నరసింహప్ప 221 ఓట్లు, మరో తెలుగుదేశం అభ్యర్థి బి శ్రీకాంత్‌కు ఐరన్ బాక్స్ గుర్తుకు 110 ఓట్లు, జనసేన అభ్యర్థి గోవిందమ్మ గౌను గుర్తుకు 27 ఓట్లు, తోపాటు చెల్లని ఓట్లు 24 వచ్చాయి, దీంతో తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడు గొల్ల నరసింహప్పపై వైఎస్ఆర్సిపి మద్దతుదారుడు (స్టూలు గుర్తు) ఎర్రన్న గారి నరసింహప్ప 321 ఓట్లు రాగా 160 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు, దీంతో స్టేజ్ టు ఆఫీసర్ గోపాల్, రిటర్నింగ్ ఆఫీసర్ సుధాకర్, తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, సీఐ సుబ్బరాయుడు, పంచాయతీ కార్యదర్శి బాబురావు డిక్లరేషన్ ను అందజేశారు. మొత్తం 996 మంది ఓటర్లు ఉండగా, 18 /1 పోలింగ్ కేంద్రంలో 389 ఓట్లు పోలయ్యాయి,18/2 పోలింగ్ కేంద్రంలో 374 ఓట్లు పోలవ్వగా 76.3 శాతం పోలింగ్ జరిగింది. గతంలో ఉన్న ఓటర్ల కంటే నూతనంగా దరఖాస్తు చేసుకొని 14 మంది ఓటర్లు మొదటి ఓటు హక్కును వినియోగించుకున్నారు, వృద్ధులకు వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సంఘటన జరగకుండా సిఐ సుబ్బరాయుడు గట్టి పోలింగ్ బందోబస్తు నిర్వహించారు. అయితే సర్పంచ్ సరోజా భర్త నాగే నాయక్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లను ప్రలోభ పెడుతున్నాడని సోషల్ మీడియాలో టిడిపి సోషల్ మీడియా ఇంచార్జ్ మని శేఖర్ రెడ్డి సోషల్ మీడియా గ్రూపులో పోస్ట్ చేయడంతో వైసిపి నాయకులు అతనిపై చేయి చేసుకోవడానికి ప్రయత్నం చేశారు, పరిస్థితి చేయి దాటుతుందని పోలీసులు వర్గాలను తరిమివేశారు. దీంతో ఎలాంటి సమస్య జరగకుండా పోలింగ్ ప్రక్రియ కొనసాగింది.

ఓటు వేసేందుకు క్యూలైన్‌లో వేచిఉన్న ఓటర్లు

విజేతకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు

అంబరాన్నంటిన వైసిపి సంబరాలు

విశాలాంధ్ర-గోరంట్ల: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో మండల వైసీపీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు, గుమ్మయ్య గారిపల్లి సర్కిల్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చుతూ... రంగులు చల్లుకుంటూ సంబరాలతో పాటు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు సర్పంచ్ సరోజ నాగే నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, జడ్పీకో ఆప్షన్ డాక్టర్ భాషా, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు, సర్పంచ్ ప్రభాకర్ రావు, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, వార్డు సభ్యులు మేదర శంకర, రంగారెడ్డి, సుభహాన్, అతావుల్లా, చిట్టా శాంత తులసి కుమార్, గంగూలి, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, రమేష్ కుమార్, భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ విజయసింహారెడ్డి, సింగిరెడ్డిపల్లి అప్పిరెడ్డి, మంజునాథ్, అశ్వర్థ, నరసింహారెడ్డి, సమర, నాగరాజు పాల్గొన్నారు,

సంబరాలు చేసుకుంటున్న విజేత గొల్ల నరసింహప్ప, కార్యకర్తలు, నాయకులు

మెనూ ప్రకారం భోజనం అందివ్వాలి

- విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందివ్వాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం ఆయన వీవర్స్ కాలనీ, కుటాగుళ్ల మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలతో పాటు, ప్రభుత్వ బాలుర కళాశాల, ఎస్‌టి ఎస్‌ఎల్ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యర్థి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేసే యూనిఫామ్ షూ పాఠ్యపుస్తకాలు అందరికి అందయా లేదా ఆరాతీశారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా ఉపాధ్యాయులు నేర్పే పాఠాలను అర్థమవుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, పాఠశాల ఆవరణము అంతా అపరిశుభ్రతగా ఉండడంతో అశ్రద్ధ వహిస్తున్న ఎంఈఓ చెన్నకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలుర కళాశాలలో నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేసే విద్యార్థులకు సౌకర్యాలు అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్‌కు సూచించారు. హెచ్ఎం నాగరాజు, వరప్రసాద్ బాబు పాల్గొన్నారు.

గ్రూప్ 1 ఫలితాలలో మెరిసిన గిరి పుత్రుడు

విశాలాంధ్ర-పెనుకొండ: సోమందేపల్లి మండలం నాగినయని చెరువు తండాకి చెందిన బాపూజీ నాయక్, కుమారుడు లాల్ సింగ్ భరత్ చవాన్, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో గిరిపుత్రుడు మంచి ర్యాంకు సాధించడంతో ఆర్టీవో రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించాడు. తండ్రి రాజమండ్రి ఓఎన్ జీసిలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తు న్నాడు తల్లి తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.

ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పోతుల నాగేపల్లికి చెందిన 37 మంది రైతులు తమ పొలం పేద ప్రజల ఇంటి కొరకు ఇవ్వడం జరిగింది. అప్పట్లో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రైతుకు ఎకరాకు రూ.5ఐదు లక్షలు చొప్పున ఇవ్వడం జరిగింది. 37 మంది రైతులకు, సర్వేనెంబర్ 36 లో ఒక్కొక్కరికి మూడు ప్లాట్లు చొప్పున 111 ప్లాట్లను శనివారం ఆర్డీవో కార్యాలయంలోని ఆర్డిఓ తిప్పే నాయక్ సమక్షంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తన చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో తిప్పే నాయక్, తహసిల్దార్ యుగేశ్వరీ దేవి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి గుర్రపు శ్రీనివాసరెడ్డి, వీఆర్వో భాస్కం పాల్గొన్నారు.

ప్రసవంలో కవలలకు జన్మ.. తల్లి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పోతుకుంట కాలనీకి చెందిన దేవి (30) (భర్త సంజీవ రాయుడు) కాన్పులో ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చి తన ప్రాణం పోగొట్టుకున్న ఘటన శుక్రవారం రాత్రి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. దేవి మూడేళ్ల క్రితం పాప జన్మించింది. సంజీవ రాయుడు సెలూన్ షాప్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. దేవి రెండవ సారి గర్భం దాల్చడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. అక్కడ వైద్యులు పరీక్షించిన తర్వాత కవల పిల్లలు ఉన్నారని తెలియ జేశారు. దేవికి నొప్పులు రావడంతో సిజరిన్ చేశారు. రక్తస్రావం అధికం కావడంతో దేవి మృతి చెందింది. కవల పిల్లలు పుట్టినందుకు సంతోషపడాలా? తల్లి మృతికి బాధపడాలా అన్న సందిగ్ధములో కుటుంబ సభ్యులు కంటి తడి పెట్టుకున్నారు. అనంతపురం వైద్యశాలకు ఎందుకురెఫర్ చేశారన్న ప్రశ్న తలెత్తుతోంది.

1వ తేదీ నుంచి దాతలచే మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ బాలుర కళాశాలలో దాతల సహకారంచే సెప్టెంబర్ 1వ తేదీ నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యక్షతన కళాశాల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చదువుతోపాటు దాతల ద్వారా భోజన పథకం ఆమోదం పొందడం పట్ల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు కళాశాల అభివృద్ధి కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో సభ్యులు దేవత కృష్ణమూర్తి, పళ్లెం వేణుగోపాల్, అచ్యుతరామయ్య, రూపా రాజా, సింగనమల రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటింటికీ ఓటర్ల సర్వే 21లోపు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కుల కల్పనకు ప్రణాళికలు వేగవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య పాల్గొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్చువల్ విధానంలో రెవెన్యూ అంశాలైన రీ సర్వే, అసైన్డ్ భూములపై, వ్యవసాయ శాఖ, జగనన్న పాల వెల్లువ, పశు సంవర్ధక శాఖ, పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కింద ప్రాధాన్యతా భవనాల పురోగతి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం , ఇంటింటి ఓటర్లసర్వేతదితర అంశాలపై, పెనుకొండ సబ్ కలెక్టర్ , ఆర్డీవోలు,సంబంధిత మండలాల ఎంపీడీవోలతో, మున్సిపల్ కమిషనర్లతో, తాహసిల్దార్లతో, హౌసింగ్ అధికారులతో సమీక్షించారు, కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వేరెండవ విడతలో భూముల రీ సర్వే పూర్తి అయిన వాటిలో రాళ్ళు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ప్రస్తుతం 40 వేలు రాళ్ళు నాటే కార్యక్రమం వివిధ దశలలో అమలవుతుందని తెలిపారు, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ కార్యక్రమంను సక్రమంగా నిర్వహించాలన్నారు. చనిపోయిన, ఇల్లు మారిన, వలస వెళ్లిన ఓటర్లకు సంబంధించి వారి చిరునామాకు నోటీసులు జారీ చేయాలనీ, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించిన తరువాతే జాబితా నుండి తొలగించాలన్నారు. ఆగస్టు 30వ తేదీన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుడతాడని పేర్కొన్నారు, ఆరోజున గోరంట్ల మండలంలోని మాలాపల్లి నందు వైయస్సార్ జగన్ అన్న కాలనీ కార్యక్రమం నిర్వహిస్తామని, అన్ని మౌలిక వసతులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సిసిఆర్సి కార్డులు రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా కార్డులు కౌలు రైతులకు పంపిణీ చేయాలని ఆదేశించారు, పంటకు ఈ క్రాఫ్ట్ నమోదు తప్పనిసరి చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, ఎస్ సి పి ఆర్ గోపాల్ రెడ్డి, డీఎంహెచ్వో ఎస్ వి కృష్ణారెడ్డి, డి డబ్ల్యూ యం ఏ పిడి రామాంజనేయులు, ఆర్డబ్ల్యూఎస్ఎస్సి రషీద్ ఖాన్, సిపిఓ విజయ్ కుమార్, డిపిఓ విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి సుబ్బారావు పశుసంవర్ధక శాఖ అధికారి, సుభ దాస్ ,ఇతరు ఉన్నత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆయకట్టుకు సాగునీరు అందించండి

విశాలాంధ్ర-ధర్మవరం: చెరువు ఆయుకట్టు భూములకు సాగునీరు అందించాలని తాహసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని తిప్పేపల్లి సంఘాల గ్రామాలకు చెందిన రైతులు కోరారు. అంతకన్నా ముందు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వద్దకు వెళ్లి ధర్మవరం చెరువులో నిల్వ ఉన్న నీటిని విడుదల చేయించాలని కోరడం జరిగిందన్నారు. కానీ ఎమ్మెల్యే హామీ ఇచ్చినా కూడా నీరు విడుదల కాలేదని బాధని వ్యక్తం చేశారు. చెరువు కింద సాగుచేసిన 430 ఎకరాలు పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. ఇప్పటికైనా తమ కష్టాన్ని అధికారులకు విన్నవించడానికి వచ్చామని, తమకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు.

గంజాయి ఆకులు విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-ధర్మవరం: శివానగర్ తిక్క స్వామి గుడి దగ్గర ఒకటిన్నర కేజీల గంజాయి ఆకులు విక్రయిస్తున్న పట్టణానికి చెందిన డి ఎల్ ఆర్ కాలనీలో గల సాకే శంకర, లింగిశెట్టిపాల్యానికి చెందిన ఆర్వేటి సాయిలను దాడి చేసి, అరెస్టు చేయడం జరిగిందని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. గంజాయి ఆకుల విలువ రూ.15 వేలు ఉంటుందన్నారు. సీఐ సుబ్రహ్మణ్యం పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు. ఎంతటి వారైనా సరే అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహబూబ్బాషా, సిబ్బంది రాజన్న, రాజశేఖర్, ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్ఐ లావణ్య..!

విశాలాంధ్ర - అగళి : స్థానిక బస్టాండులో శనివారం ఉదయం మూర్ఛ వ్యాధి తో రోడ్డు పై ప్రాణాపాయస్థితిలో పడి ఉన్న హనుమంతరాయప్ప అనే వ్యక్తి ని ఎస్ ఐ లావణ్య పోలీస్ వాహనంలోనే ఆసుపత్రికి తరలించి వైద్యచికిత్స లు అందించి తన మానత్వాన్ని చాట్టుకొన్నారు. రొళ్ల మండలం మల్లసముద్రం గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప శుక్రవారం రాత్రికి అగళికి చేరుకొన్నాడు. తన స్వగ్రామానికి వెళ్ళడానికి బస్సులు లేక అగళి బస్టాండ్ లోనే రాత్రి ఉండిపోయాడు. శనివారం ఉదయం 8 గంటల సమయంలో బస్టాండ్ లో మూర్ఛ వ్యాధితో అక్కడే ప్రధాన రహదారి పైన సిమెంట్ రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన రక్త గాయాలు అయ్యాయి. ప్రజలు గుమిగూడి చూస్తున్నారే తప్పా అతనిని ఆసుపత్రికి తరలించడానికి ఎవరు సాహసం చేయ డానికి ముందుకు రాలేదు. వార్డు మెంబర్ ఎన్నికల విధుల్లో ఉన్న అగళి ఎస్సై లావణ్య ఘటన స్థలానికి చేరుకొని తన ప్రభుత్వ వాహనం జీపులో తోటి సిబ్బంది కాన్స్టేబుల్ శివన్న హెూంగార్డ్ నరసింహప్పల సహాయంతో అతడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించారు. స్థానికుల నుంచి అతని వివరాలను సేకరించారు. కుటుం బీకులకు ఎస్ఐ సమాచారాన్ని చేరావేశారు. హనుమంత రాయప్పకు తల్లిదండ్రులు లేరని, తరచుగా మూర్ఛ వ్యాధి వచ్చేదని కుటుంబీకులు తెలిపారు. పేదవాడికి అండగా నిలిచి ఎస్సై లావణ్య, కాన్స్టేబుల్ శివన్న, హెూంగార్డ్ నరసింహప్ప ఔదార్యం చాటుకున్నారు.

కృష్ణాపురంలో వైసీపీ మద్దతు అభ్యర్థి విజయం..

విశాలాంధ్ర-బుక్కపట్నం: కృష్ణాపురం పంచాయతీలోని ఏడవ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో టిడిపి అభ్యర్థి వరలక్ష్మిపై వైసీపీ అభ్యర్థి మందల మంజుల మూడు ఓట్ల తేడాతో గెలుపొందారు. శని వారం హెూరా హెూరీగా ఎన్నికల్లో 158 మంది ఓటు హక్కు వినియో గించుకోగా వైసీపీ అభ్యర్థి మంజులకు 78 ఓట్లు టిడిపి మద్దతుదారు రాలు వరలక్ష్మికి 75 ఓట్లు రాగా రెండు చల్లని ఓట్లుగా నమోదు కాగా వైసీపీ అభ్యర్థి 3 ఓట్లతో గెలిచినట్లు అధికారి గోపాల్‌నాయక్ తెలిపారు

నాడు-నేడు అవినీతిపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో నాడు నేడు పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని విరమించుకోవాలి,రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించాలని,ప్రభుత్వ జూ.కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చెయ్యాలి ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లజోడు పవన్, శేషం మహేంద్ర,పట్టణ నాయకులు గణేష్, సాయి చరణ్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

విశాలాంధ్ర-పెనుకొండ: సత్యసాయి సేవా సమితి పెనుకొండ పరిధిలో ఉన్న దుద్దిబండ, చంద్రగిరి, గొల్లపల్లి, వెంకటగిరి పాలెం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శనివారం దంత పరీక్షలు నిర్వహించి 130 మందికి దంత సమస్యలు ఉన్నట్లు గుర్తించామని ఆదివారం వెంకటగిరి పాలెం పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులకు వచ్చి వైద్యం చేయించుకొనుటకు టోకెన్లు ఇచ్చినట్లు వైద్యులు గుణశేఖర్ తెలిపారు.

ఉడమలకుర్తిలో టీడీపీ మద్దతుదారుడు గెలుపు

విశాలాంధ్ర-తలుపుల: ఉడమలకుర్తి పంచాయతీలో నాలుగో వార్డు ఉప ఎన్నికల్లో టిడిపి వార్డు మెంబర్అభ్యర్థి రమేష్ నాయుడు 31 లతో గెలుపొందారు. మొత్తం 157 ఓట్లు పోలుకాగా అందులో రెండు ఇన్వాల్ప్ ఓట్లు పడగా వైయస్సార్ పార్టీ అభ్యర్థి రమాదేవికి 62 ఓట్లు పడ్డాయి. దీంతో టిడిపి అభ్యర్థి93 ఓట్లు పడ్డాయి. సిఐ శివ శంకర్ నాయక్, ఎస్సై మక్బుల్ భాష బందోబస్తు నిర్వహించారు.

అగళి పంచాయతీ 2 వార్డులో టీడీపీ మద్దతుదారులు ఘన విజయం

విశాలాంధ్ర - అగళి : అగళి పంచాయతీ 2 వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో నరసింహమూర్తి (టీడీపి) ప్రత్యర్థి అభ్యర్థి లక్ష్మీనరసప్ప (వైకాపా) పైన 37 ఓట్లతో గెలుపొందాడు. గుడిబండ మండలం గునేమోరుబాగల్ గ్రామ పంచాయతీ 10వ వార్డు నాగరాజు (వైసీపీ) అభ్యర్థి పైన నరసింహాప్ప - (టీడీపి) 30 ఓట్లతో ఘన విజయం సాధించారు. అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామపంచాయతీ 4 వార్డు బోయతిమ్మక్క (వైసీపీ) అభ్యర్థి పైన కెంచమ్మ (టీడీపి) 22 ఓట్లతో ఘన విజయం సాధించారు ఆయా ఎన్నికల అధికారుల గెలుపొందిన వారికి డిక్లరేషన్ పత్రాలను అందించారు. మడకశిర నియోజకవర్గంలో మూడు చోట్ల జరిగిన వార్డు మెంబర్ల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు గెలుపొందడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

డబుల్ ఎంట్రీ ఓట్లను తొలగించండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలంలో ఓటర్ వెరిఫికేషన్ లో భాగంగా తెలుగుదేశం పార్టీ బి ఎల్ ఏలు , బూత్ కన్వీనర్‌లు ప్రతి బూత్ నందు ఓటరు జాబితాలో గుర్తించిన మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, వివాహం జరిగి వెళ్లిపోయిన వారు, డబల్ ఎంట్రీ ఓట్లను గుర్తించి ఆ జాబితాను ముదిగుబ్బ మండల తహసీల్దార్ నాగేంద్ర దృష్టికి తీసుకువచ్చివాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని క్లస్టర్ ఇన్‌ఛార్జి తుమ్మల మనోహర్ వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు తుమ్మల సూరి,కృష్ణమూర్తి, గడ్డం మోహన పాల్గొన్నారు.

వైకాపా అభ్యర్థి ఘనవిజయం

విశాలాంధ్ర-బత్తలపల్లి: తంబాపురం పంచాయతీ 3వ వార్డు ఉప ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి గణ విజయం సాధించింది. అ వార్డులో 128 ఓట్లు ఉండగా అందులో 114 ఓట్లు పోలయ్యాయి. తెలుగుదేశం బలపరిచిన నారాయణమ్మకు 21ఓట్లు రాగా వైకాపా బలపరిచిన అభ్యర్థికి బ్యాళ్ళ లక్ష్మీనారాయణమ్మకు 93 ఓట్లు వచ్చాయి